

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

సోమవారం 11, ఆగస్టు 2025 పేజీలు - 8


# ఇంటి నుంచే డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్




నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరం. అయితే ఏజెంట్లను సంప్రదించకుండా సొంతంగా డ్రైవింగ్ లైసెన్స్‌ను రెన్యూవల్ చేయించుకోవచ్చన్న విషయం చాలా మందికి తెలియదు. మరికొందరు తీరిక లేక, ఏజెంట్లకు డబ్బులు చెల్లించి రెన్యూవల్ చేయించుకుంటారు. నిబంధనల ప్రకారం.. డ్రైవింగ్ లైసెన్స్ గడువు తీరిన 30 రోజుల్లోగా రెన్యూవల్ కోవాలి. లేదంటే జరిమానా చెల్లించాల్సి వస్తుంది. రెన్యూవల్ చేయించుకోవడంలో మరింత జాప్యం జరిగితే జరిమానా చెల్లించడంతోపాటు కొత్త డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

***రవాణా శాఖ వెబ్‌సైట్ ద్వారా..***

డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ కోసం ఆర్టీఏ కార్యాలయాలు, దళారులను సంప్రదించాల్సిన అవసరం లేదు. రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్ (టీజీఆర్టీఏ)లోకి వెళ్లి లైసెన్స్ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. తర్వాత డ్రైవింగ్ లైసెన్స్‌ను ఎంచుకోవాలి. మరో పేజీ తెరుచుకుంటుంది. అందులో 'రెన్యూవల్ ఆప్ డ్రైవింగ్ లైసెన్స్'ను క్లిక్ చేయాలి. తర్వాత క్లిక్ హియర్ టు బుక్ ది స్లాట్ ఐచ్ఛికాన్ని ఎంచుకోవాలి. మరో విండోలో డ్రైవింగ్ లైసెన్స్ బాక్సులో 'రెన్యూవల్ ఆఫ్ లైసెన్స్'ను, తర్వాత 'కంటిన్యూ స్లాట్ బుకింగ్'ను క్లిక్ చేయాలి. కింద వచ్చే బాక్సుల్లో డ్రైవింగ్ లైసెన్స్ నంబరు, ఎక్కడ ఇచ్చారు, పుట్టిన తేదీ, సెల్ నంబరు వంటి వివరాలు నమోదు చేయాలి. ఆ 'తర్వాత రిక్వెస్ట్' ఓటీపీపై క్లిక్ చేసి దానిని నమోదు చేయాలి. తర్వాత నిర్దేశిత రుసుంను ఆన్‌లైన్‌లో చెల్లించాలి. దీంతో స్లాట్ బుకింగ్ పూర్తవుతుంది. తర్వాత ఫిట్‌నెస్ ధ్రువీకరణపై వైద్యుల సంతకం చేయించుకోవాలి. బుక్ చేసుకున్న స్లాట్ ప్రకారం ఆర్టీఏ కార్యాలయానికి ఒరిజినల్ లైసెన్స్‌తో వెళ్తే.. అధికారులు క్రమబద్ధీకరిస్తారు. ఇంకెందుకు ఆలస్యం.. మీ డ్రైవింగ్ లైసెన్స్ 'డేట్ ఆఫ్ వాలిడిటీ'ని ఒకసారి తనిఖీ చేసుకుని.. గడువు ముగిస్తే ఆ ప్రక్రియను పూర్తిచేసుకోండి..!

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







***నల్గొండ జిల్లా బ్యూరో***

నల్గొండ ప్రభుత్వ ప్రధానాస్పత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. ఆదివారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, ఐసీయూ, ఏ ఎం సి యు,సర్జికల్ వార్డు, మెడికల్ వార్డ్, రేడియాలజీ, తదితర విభాగాలను తనిఖీ చేసి డాక్టర్లు, నర్సులతో మాట్లాడి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు. ఐసీయూ, రేడియాలజీ, తదితర విభాగాలలో ఎంత మంది పేషెంట్స్ ఉన్నారని ? ఐసిలో ఎన్ని బెడ్లు ఉన్నాయని ? అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులతో ప్రధాన ఆస్పత్రికి వస్తున్న వారి వివరాలను సైతం జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ విభాగం ద్వారా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రేడియాలజీ విభాగం దూరంగా ఉన్నందున నడవలేని పేషెంట్లకు మొబైల్ ఎక్స్ రే యూనిట్ ద్వారా ఎక్స్ రే తీయించడం జరుగుతుందని, నడవగలిగే వారిని వీల్ చైర్ మీద రేడియాలజీకి తీసుకెళ్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. అన్ని విభాగాలు పరిశీలించిన తర్వాత మందులు, వైద్య సేవలు, టెస్టులు, ఇతర పరీక్షల పై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ మిగతా 3లో

# జిల్లాలో... ఇంకా లోటు వర్షపాతమే....!

- అంతంత మాత్రమే కురుస్తున్న వర్షాలు
- భారీ వర్షాలు లేక రైతాంగం విలవిల
- నిండని కుంటలు, చెరువులు
- 20 మండలాల్లో లోటు వర్షపాతం
- 11 మండలాల్లో సాధారణ వర్షపాతం



***నల్గొండ జిల్లా బ్యూరో***

ఈ ఏడాది జిల్లాలో వర్షాలు అడపాదడుప కురుస్తున్నాయి. ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం పడుతుంది. బోరు బావుల పైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొన్నది. కొద్దిపాటి వర్షాలు పంటలను ఆదుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇప్పటికీ రైతాంగం ఆందోళన చెందుతున్నారు. సకాలంలో వర్షాలు లేక రైతాంగం పూర్తిస్థాయిలో పంటలు వేయలేదు. సాగునీటికి కాకుండా తాగునీటికి కూడా ఇబ్బందులు తల్లితే అవకాశాలు కనిపిస్తున్నాయి. భూగర్భ జలాలు లోతుల్లోకి వెళ్లిపోయాయి. జిల్లాలో నేటి వరకు ఎక్కడ కూడా కుంటలు, చెరువులు నిండిన దాఖలాలు కనిపించడం లేదు. భారీ వర్షాలు లేక భూగర్భ జలాలు ఇంకా పైకి రావడం లేదు. జిల్లాలో 20 మండలాల్లో లోటు వర్షపాతం కాగా 11 మండలాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదయింది. ప్రధానంగా జిల్లాలు ఈసారి వర్షాలు లేక సాగుపై తీవ్ర ప్రభావం పడింది. జిల్లాలో ఈ సీజన్లో 6 లక్షల పైచిలుకు ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. దాదాపు నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ప్రతికూల పరిస్థితుల్లో సాగయే పత్తి, ఇతర వాణిజ్య పంటలతో పాటు ఒరిసాగు చేశారు. ఈ ఏడాది వర్షాలు మొఖం స్టార్ట్ చేయడంతో వ్యవసాయ సాగు ముందుకు సాగేనా అనుమానంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు. ఎట్టకేలకు ఇటీవల కూర్చున కొద్దిపాటి వర్షాలకు పత్తి సాగు కొంతమేర ఊపిరి పీల్చుకున్నప్పటికీ వరి సాగుకు సరిపడా నీరు అందడం లేదని చెప్పవచ్చు. నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు, మూసి ప్రాజెక్టు కింద వరి నారుమల్లు పోసిన రైతులు మాత్రమే వరి సేద్యం చేస్తున్నారు. చెరువులు కుంటల పై ఆధారపడిన రైతులు మాత్రం వర్షాల కోసమే ఎదురుచూస్తున్నారు. మెట్ట పంటలైన పత్తి, వేరుశనగ, కంది, పెసర ఇతర వాణిజ్య పంటలు వేసినప్పటికీ వాటికి పూర్తిస్థాయిలో వర్షపాతం లేక ఎదుగుదలలేదు. జిల్లాలో 31 మండలాలకు గాను ఏ ఒక్క మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు కాలేదు. 6 మండలాల్లో మైనస్ వర్షపాతం నమోదయింది. ఈ లెక్కన ఎలాగో ఖరీఫ్ సాగు గట్టెక్కించేందుకు రైతన్నలు వరుణదేవుని వేడుకుంటున్నారు. మిగతా 3లో

# తెలంగాణలో కవులు, కళాకారులకు అండగా ప్రభుత్వం

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : చిరంజీవి అభిమానులు రక్తదానం, నేతదానం కార్యక్రమాలే కాకుండా సాంస్కృతిక, సామాజిక రంగాలలో కూడా ముందుండటం అభినందించదగ్గ విషయమని కోదద నియోజకవర్గ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. మెగాస్టార్ పద్మభూషణ్ డాక్టర్ చిరంజీవి పుట్టిన రోజును పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా జరుగు సాంఘిక,సంక్షేమ, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయి పాటల పోటీల లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పాటలు పోటీలో మొదటి ద్వితీయ తృతీయ కన్సోలేషన్ బహుమతులతో పాటు ప్రధానం చేయడం వాటితో పాటు పాటల పాడిన అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను మరియు గోల్డ్ మెడల్స్ బహుకరించా రూ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాకారులకు, కలలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచి గుర్తింపుని ఇస్తుందని, వారి కొరకు ఎటువంటి అవసరం ఉన్నా గాని వారికి అండగా నిలబడుతుందని,కళాకారులని ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో నుంచి వెలికి తీయాలని వారి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని,వాళ్ళలో దాగి ఉన్నటువంటి కళను మిగతా 3లో

# ఎమ్మెల్యే సహకారంతో వార్డులలో సమస్యల పరిష్కారానికి కృషి

## మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు



కోదాడ, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ పట్టణంలోని పలు వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం మున్సిపల్ అధికారులతో కోదాడ పట్టణంలోని స్థానిక 12వ వార్డు రామిరెడ్డి పాలెంలో రోడ్లకు ఇరువైపుల ఉన్న కంప చెట్లు గుబురుగా పెరిగి ప్రజల వాహనాలకు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నందున వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు. వార్డు సమస్యలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా వార్డు ప్రజలు జాగ్రత్త పడాలని వారు సూచించారు.వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నలజాల శ్రీనివాసరావు, మాజీ కో ఆప్షన్ సభ్యురాలు చందా నిర్మల, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, చామర్తి బ్రహ్మం, కాజా, అనిల్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో

# నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రతిభ కలిగి పేదరికంలో ఉన్న నిరుపేద విద్యార్థులకు కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో సహకారం అందించి అండగా ఉంటున్నామని సేవా సమితి సభ్యులు తెలిపారు. ఆదివారం బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం వద్ద నిరుపేద కుటుంబాలకు, సమాజంలో వెనుకబడిన వర్గాలకు, కుల మతాలకు అతీతంగా ప్రతిభ కలిగి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మాజీ మంత్రి వీరేపల్లి లక్ష్మీనారాయణ ధర్మపత్ని వీరేపల్లి సత్యవతి స్మారకార్థం 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మాట్లాడారు. కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కులాలకు,మతాలకు అతీతంగా సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. గతంలో కూడా ఎంతోమందికి తమ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థికంగా సహకారం అందించామని గుర్తు చేశారు. సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగి ఇతరులకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేమూరి సురేష్, రావెళ్ల సీతారామయ్య, వీరేపల్లి సుబ్బారావు, డాక్టర్ జాస్తి సుబ్బారావు, ముత్తవరపు పాండురంగారావు, రామారావు, గంట సత్యనారాయణ, కొత్త బ్రహ్మయ్య, వీరేపల్లి నాగేశ్వరరావు, కొత్త రాంబాబు, తమ్మినేని భ్రమరాంబ, కాకర్ల వెంకటేశ్వరరావు, బొల్లు రాంబాబు తదితరులుపాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : యువత తాము ఎంచుకున్న క్రీడలలో రాణించి జాతీయ స్థాయిలో కోదాడ ప్రాంతానికి పేరు తీసుకురావాలని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో డి కోదాడ వాలీబాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ దాతలు వేనేపల్లి శ్రీనివాసరావు,మహేంద్ర కుమార,రెవెన్యూ అధికారి జానకిరామ్ రెడ్డి, అధ్యాపకులు మంద శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, ఎక్సైజ్ అధికారి ఎండి ఖలీల్ భాయ్, పిడి విశ్వజ్ఞచారి, జాతీయ వాలిబాల్ క్రీడాకారులు పంది కళ్యాణ్, పిడి వాలీబాల్ క్రీడాకాలు సతీష్, గోపి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానాస్పత్రిలో అవసరమైన అన్ని వైద్య పరికరాలు, సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేకించి నిరంతర వర్షాల వలన సీజనల్ వ్యాధులతో ఎక్కువమంది ఆసుపత్రికి వస్తున్నారని, వారందరికీ తగిన వైద్య చికిత్సలు అందించేలా డాక్టర్లు, సిబ్బంది, నర్సులు అందుబాటులో ఉండాలని, మందులు ఇతర ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు. అలాగే పరీక్షల నిర్వహణలో సైతం ఎలాంటి నిర్లక్ష్యం,ఇబ్బంది లేకుండా రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ వర్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈశ్వర్, ఆర్ఎంఓ కిరణ్ కుమార్, టి ఎస్ ఎం ఐడిసి రాజశేఖర్, జితేందర్, తదితరులు ఉన్నారు.

# జిల్లాలో... ఇంకా లోటు వర్షపాతమే....!

(మొదటిపేజీ తరువాయి)

సాగు పక్కకు పెడితే తాగునీటికి కూడా ఇబ్బందులు తలెత్తే ఆందోళనకర పరిస్థితులు నెలకొనే అవకాశం లేకపోలేదు. జిల్లాలోని అనేక గుంటలు చెరువులు నిండకపోవడంతో నెర్రలు వారిపోయాయి. వర్షాలు కొరియడానికి ఇంకా నెలరోజుల సమయం ఉండడంతో రైతాంగం ఇంకా ఆశతోనే ఉన్నారు. ఇలానే కొనసాగితే వేసిన పంటలు వెండి పోయే ప్రమాదం లేకపోలేదని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. నిన్న మొన్నటి సాధారణ వర్షపాతం కొంత ఊరటం ఇచ్చింది. ఈ పరిస్థితుల్లో భారీ వర్షాలు కురిస్తే గండం ఘటకే అవకాశం ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి అనుసంధానమైన చెరువులు గుంటలు నేటి వరకు ఏ మండలంలో కూడా పూర్తిస్థాయిలో నీటిని నింపలేదు. పెద్ద వర్షాలు వస్తే తప్ప కుంటలు చెరువులు నిండి అవకాశాలు కనిపించడం లేదు. పై రాష్ట్రాల్లో కురిసిన వర్షాలకు ఇటీవల నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వరద రావడంతో గేట్లు సైతం తీశారు. ఈ విధంగా మూసి ప్రాజెక్టు కూడా నిండడంతో గేట్లు తీశారు. కానీ జిల్లాలోని అనేక చెరువులు కుంటలు నింపేందుకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో చెరువులు, కుంటలు నింపలేదు. ఎమ్మార్పీ కాల్వ ద్వారా జిల్లాలోని చెరువులు కుంటలు నింపేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని రైతాంగం విజ్ఞప్తి చేస్తున్నారు. వర్షాల పరిస్థితి ఈ విధంగా ఉంటే రవి సీజన్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయని రైతాంగం పేర్కొంటున్నారు. ఇప్పటికైనా వరుణుడు కరుణిస్తే తప్ప జిల్లా రైతాంగం ఖరీఫ్ లో గట్టెక్కే పరిస్థితి కనిపించడం లేదు.

# తెలంగాణలో కవులు, కళాకారులకు అండగా ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

బయటకు తీసుకురావాలని ప్రతి ఒక్కరు ఇటువంటి కార్యక్రమంలో పాలు పంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ప్రముఖ వాగ్గేయకారులు సినీ గేయ రచయిత మాస్టర్జి , సినీ మ్యూజిక్ డైరెక్టర్ రవి కళ్యాణ్ వీరుతోపాటు గాలి శ్రీనివాస్ నాయుడు బ్లూ వ్యవహరించారు. గుండె పొంగు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్, కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ మీలా సత్యనారాయణ, వేముల వెంకటేశ్వర్లు, ఓరుగంటి పాండు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ యువజన సంఘం నూతన అధ్యక్షులుగా అంతటి నరేష్ గౌడ్



చౌటుప్పల్, మేజర్ న్యూస్: చౌటుప్పల మండల పరిధిలోని పంతంగి గ్రామంలో రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం శివాజీ యువజన సంఘం నూతన అధ్యక్షులుగా అంతటి నరేష్ గౌడ్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా సప్పిడి లింగారెడ్డి, ప్రధాన కర్యదర్శిగా బాతరాజు కార్తీక్, ఉపాధ్యక్షులుగా బోయ సదానందం, పల్చం ప్రకాష్, గుండె పురం శివాజీ, ముద్దం మణి చరణ్, కోశాధికారిగా బాతరాజు మల్లికార్జున్, తూర్పు నూరి మహేష్ భార్గవ్, కార్యదర్శిగా రేఖ వెంకటేష్ సిద్దగోని వంశీ, నాటి సంజయ్, సభ్యులుగా ఆనగంటి విష్ణుకాంత్, అంతటి రాజేష్, దిండు భాస్కర్, మార్గం వెంకటేష్, దయాకర్ సంతోష్, వంశీ, కార్తీక్, వెంకన్న ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. ఎన్నికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలకు హని కలిగించే వస్తువులు అమ్మిన దుకాణాల పై చర్యలు తప్పవు

## –సీఐ మన్మథ కుమార్

చౌటుప్పల్, మేజర్ న్యూస్: కిరాణాదుకాణంలో ప్రజలకు హని కలిగించే పాన్ మసాలా సిగరెట్లు గుట్కాలు వంటివి అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ మన్మథ కుమార్ తెలిపారు. ఆదివారం పురపాలికలో సర్వీస్ రోడ్డులోని మదీనా దుకాణంలో తనిఖీ నిర్వహించగా ప్రభుత్వం నిషేధించిన పాన్ మసాలా, సిగరెట్ ప్యాకెట్లు, స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు హని కలిగించే పాన్ మసాలా సిగరెట్లు గుట్కాలు ఉంటే ఎవరైనా అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవ న్నారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం స్వాధీనం చేసుకున్న సిగరెట్లు 8 పాకెట్స్, పాన్ ఫేవర్ 3 ప్యాకెట్స్, డబల్ ఆపిల్ 10 ప్యాకేట్స్, కివి ఫ్లేవర్ 4 ప్యాకెట్స్, నైట్ క్వీన్ 4 ప్యాకేట్స్ స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేసినట్లు సీఐ మన్మథ కుమార్ తెలిపారు.

# వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్

కనగల్,మేజర్‌న్యూస్: వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీటీసీ నర్సింగు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన కనగల్‌లో ట్రినిటీ దివ్య హస్పిటల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన,అన్ని రకాల వ్యాదులకు పరీక్షలు నిర్వహించుటకు అదునాతన సౌకార్యలతో వైద్య సేవలను ప్రారంభించుకుంటున్నామని వివరించారు.ప్రతి నెల ఆయా రోగాలకు సంభదించి ప్రత్యేక డాక్టర్లు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి చిట్ల వెంకటేశంగౌడ్, నాయకులు నర్సింగు మురళీదర్‌గౌడ్, కృష్ణయ్య,హపీజోద్దీన్,పగిడిపాటి సత్తయ్య, డాక్టర్ ప్రదీప్త కుమార్,ప్రొపైటర్ నక్కల జీతెందర్,సాయి,పందుల రాజు, బత్తిని శంకర్,నక్కల ఉపేందర్,ఆర్ఎంపీలు,తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లకు దరఖాస్తు చేసుకోవాలి

## కొంపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి పాలకూరి యాదగిరి గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : సబ్సిడీపై వ్యవసాయ యాంత్రికరణ పనిముట్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలనీ కొంపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి పాలకూరి యాదగిరి గౌడ్ ఒక ప్రకటనలో కోరారు. పథకం కింద వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు ఎస్సీ, ఎస్టీ,మహిళ రైతులకు 50 శాతం సబ్సిడీతోను, ఇతరులకు 40% సబ్సిడీతోను అందుబాటులో ఉన్నా యని ఆసక్తి గల రైతులు కొంపల్లి క్లస్టర్ పరిధిలోనీ రైతులు దరఖాస్తు చేసుకోవా లనీ రైతులకు పిలుపు నిచ్చారు. దరఖాస్తు ఫారం, భూమి పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఆర్.సి. జిరాక్స్ (ట్రాక్టర్ సంబంధిత పరికరాలకు మాత్రమే) అందుబాటులో ఉన్న వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు కలవన్నారు.అదేవిదంగా పవర్ న్యాప్ సాక్ స్ప్రేయర్ జనరల్ -27, ఎస్సీ-6, ఎస్టీ-2,బ్యాటరీ/ మ్యానువల్లి ఆపరేటడ్ స్ప్రేయర్ లు జనరల్ -211, ఎస్సీ-47, ఎస్టీ-20,రోటవేటర్ జనరల్ -12, ఎస్సీ-3, ఎస్టీ-1,సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ జనరల్ - 3, ఎస్సీ-1,డిస్క్ హేరో/ కల్టివేటర్ ఎంబి ప్లవ్ /కేజ్ జనరల్ -12, ఎస్సీ-3 బండ్ ఫార్మర్ నాన్ పిటిఓ జనరల్ -1,బండ్ ఫార్మర్ పిటిఓ జనరల్-1,పవర్ వీడర్ జనరల్ -2, ఎస్సీ-1, బ్రష్ కట్టర్ జనరల్ -2, ఎస్సీ-1, పవర్ టిల్లర్ జనరల్ -2,ఎస్సీ-1, మేజ్ షెల్లర్ జనరల్ -1, స్ట్రాబెలర్ జనరల్ -3,ఎస్సీ-1 ఈ నెల 14 లోపు దరఖాస్తు చేసుకోవడానికి చివరితేది అని పూర్తి వివరాలకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులని లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించగలరనీ పేర్కొన్నారు.

# బీసీ బిల్లును అమలు చేయాలి

## సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : బీసీ బిల్లును వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా సిపిఎం ఆధ్వర్యంలో అంబేత్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపారని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి బీసీలకు న్యాయం చేయాలన్నారు. ముస్లిం, మైనార్టీలకు సాకు చూపి బిల్లును వ్యతిరేకించడం సరైందికదన్నారు. ముస్లిమ్ మైనారిటీ కూడా చాలా వెనకబడి ఉన్నారని వారి అభివృద్ధికి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో అన్ని పార్టీలు మద్దతు తెలపాలన్నారు. ప్రభుత్వా లు ద్వంద వైఖరి వీడి బిల్లు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, అయూబ్, సీనియర్ నాయకులు గాదె పద్మ, నాయకులు కోడిరెక్క మల్లయ్య, గోవర్ధనా, పిల్లుట్ల సైదులు,ఊర్మిళ, కరిమున్నిసా పాపిరెడ్డి, కరీం,నాగుల్ హుస్సేన్, వాదూద్, లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, ఉన్నాం వెంకటేశ్వర్లు, రామారావు, వజీర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తులకు 13న తుది గడువు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు ఆగస్టు 13, 2025 లోగా రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలని దుగ్గేపల్లి క్లస్టర్ ఏఈఓ అబ్దుల్ సమీ కోరారు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందినవారు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోగలరు. జూన్ 5 లోగా పట్టా పాస్ బుక్కులు వచ్చినవారు, ఇంత వరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకొని వారు, మాత్రమే రైతు బీమాకు దరఖాస్తులు ఇవ్వాలని అన్నారు. రైతు బీమాకు దరఖాస్తులు చేసుకునేవారు దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారు పాస్ పుస్తకం, తహశీల్దార్ డిజిటల్ డిఎస్ పేపర్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, ఇవ్వాలన్నారు. రైతులు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోగలరు. ఆగస్టు 14 1966 నుండి ఆగస్టు 14, 2007 సంవత్సరం మధ్య జన్మించి ఉండాలని, వారికి మాత్రమే రైతు భీమా వర్తిస్తుందని, ఆధార్ కార్డులో 18 సంవత్సరాలు నిండి ఉండి, 50 సంవత్సరాల లోపు ఉన్నవారికి మాత్రమే రైతు బీమా వర్తిస్తుందని దుగ్గేపల్లి క్లస్టర్ ఏఈఓ అబ్దుల్ సమీ పేర్కొన్నారు. పూర్తి వివరాలతో నిర్ణీత సమయానికి ముందు రైతు బీమా దరఖాస్తులు ఇవ్వాలని ఆయన కోరారు.

# రైతు బీమా రైతు కుటుంబానికి ధీమా

నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల పరిధిలోని కొత్తగా పట్టదారు పాసుపుస్తకాలు పొందిన రైతులంతా. 2025 - 26 సంవత్సరానికి సంబంధించి రైతు బీమా సైట్ ప్రారంభం అయ్యింది. ఈ నెల 5 వ తేదీ వరకు పాస్ పుస్తకాలు పొందిన రైతులందరూ అర్హులని మండల ఏఈవో వెంకటేష్ అన్నారు.రైతు బీమా పథకానికి కావలసిన ధ్రువ పత్రాలు 1) పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్. 2) పట్టాదార్ ఆధార్ కార్డు జిరాక్స్. 3) నామిని ఆధార్ కార్డు జిరాక్స్. 4) అప్లికేషన్ ఫారములు జతచేసి నేరడు గొమ్ము మండల కేంద్రంలో సంప్రదించగలరు. ఆఖరు తేది. 13-ఆగస్టు -2026. ఉన్నందున అప్లై చేసుకోగలరు.రైతు బీమా రైతు కుటుంబానికి ధీమా అని ఆయన అన్నారు.

# వ్యవసాయ యంత్రాలకై దరఖాస్తు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మండలానికి వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా కేటాయించబడిన వ్యవసాయ యంత్రాలు, పనిముట్లకై ఈనెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి వి కీర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 76 బ్యాటరీ స్ప్రేయర్లు, 12 పవర్ స్ప్రేయర్లు,4 రోటవేటర్లు, ఒకటి సీడ్కం ఫర్టిలైజర్ డ్రిల్, 4 కల్టివేటర్లు గాని,ఎం బి ప్లవ్ గాని, కేజీ వీల్స్, 1 పవర్ విడర్, 1 బ్రష్ కట్టర్,1 పవర్ టిల్లర్,స్ట్రా బేలర్ ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు నేటి నుండి ఈనెల 14 గురువారం వరకు దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఫోటోతో జత చేసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు గాని, మండల వ్యవసాయ అధికారికి గాని ఇవ్వాలని తెలిపారు.

# రైతు బీమాకి దరఖాస్తు చేసుకోవాలి

## ఏడిఏ బి.వేణుగోపాల్

మునుగోడు, మేజర్‌న్యూస్ : కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమాకి దరఖాస్తు చేసుకోవాలని ఏడిఏ బి.వేణుగోపాల్ ఒక ప్రకటనలో కోరారు. జూన్ 5 వరకు పట్టా పాసు బుక్ వచ్చిన వారు,ఇంత వరకు రైతు బీమా చేసుకొని రైతులు మాత్రమే రైతు బీమా చేసుకోవాలన్నారు.రైతు బీమాకి దరఖాస్తు చేసుకునే రైతులు దరఖాస్తు పారంతో పాటు, పట్టాదారు పాసు పుస్తకం జీరాక్స్ లేదా తహసీల్దార్ చేసిన డిజిటల్ సంతకం డిఎస్ పేపర్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించలవలయునని పేర్కొన్నారు. 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్యన పుట్టిన వారు మాత్రమే రైతు బీమాకి అర్హులు అని తెలిపారు.ఆధార్ కార్డులో 18 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు..ఆలయ అర్చకులు బీర్ల అయిలయ్యకి ప్రత్యేక స్వాగతం పలికి,దర్శనం అనంతరం ప్రత్యేక ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు అమ్మవారి వారి ప్రసాదాన్ని బీర్ల అయిలయ్యకి అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు బీర్ల అయిలయ్య తెలిపారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



బీబీనగర్,మేజర్,న్యూస్ః భువనగిరి మాజీ ఎమ్మెల్యే జనహృదయ నేత పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల పార్టీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేసి పైళ్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,గాదె నరేందర్ రెడ్డి,చెంగెల కిషన్‌రావు,ఆకుల ప్రభాకర్,మల్లగారి శ్రీనివాస్,నాయకులు అల్వా మోహన్ రెడ్డి,పిట్టల అశోక్,మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు,కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,నాయకులు గుంటిపల్లి లక్ష్మీనారాయణ,అమృతం శివకుమార్,కొలను దేవేందర్ రెడ్డి,మంచాల రవికుమార్,భాలచందర్,బద్దం శేఖర్ రెడ్డి,చీర ఐలయ్య,జక్కి నగేష్,మునుకుంట్ల సత్యనారాయణ,పచ్చిమట్ల వంశీ గౌడ్,నరేష్ యాదవ్,మంచాల నరహరి, శ్రీనివాస్ రెడ్డి,కిషోర్ గౌడ్,కొంత భాస్కర్ గౌడ్,ఉస్మాన్,కాటం గౌడ్, నరేందర్, మంచాల ప్రభాకర్,మిట్టు,మురళి,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగన్నగౌడ్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని 16వ వార్డు మాజీ కౌన్సిలర్ కారింగుల వెంకటేశ్వర్లువిజయ కుమార్తె వివాహ వేడుక కార్యక్రమం ఆదివారం పెన్‌పహడ్ మండలం గాజులమాల్కాపురం జరగింది.కాగా వివాహ వేడుకల్లో ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యరద్శి యరగాని నాగన్నగౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశ్వీరదించారు. కార్యక్రమంలో పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా బోనాల పండుగ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని సలోని గూడెం గ్రామంలో ఆదివారము ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను చేసి ఊరేగింపుగా డప్పు వాయిద్యాలతో వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, సుర్వి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డు నర్సయ్యగూడెంలో ముత్యాలమ్మ



జాతర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనాలు ఎత్తుకుని డప్పుచప్పులతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి చీరలు,గాజులు,కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. వర్షాలు బాగా కురవాలని, గ్రామప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని ముత్యాలమ్మ అమ్మవారికి వేడుకున్నారు. అనంతరం పలువురు గ్రామస్తులు చెట్ల కిందకు వెళ్లి వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

**మోటకొండూర్ :** పోచమ్మ, మాతమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ, ఈదమ్మ అమ్మవార్ల



బోనాల పండుగను ఆదివారం మండల కేంద్రంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని పలు కాలనీలు, వార్డులు తదితర ప్రాంతాల నుంచి భక్తులు, మహిళలు బోనాలతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా అమ్మవార్ల ఆలయ ప్రాంగణానికి చేరుకొని గుడిచుట్టూ ప్రదర్శనలు చేసి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా పడాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ మొక్కులు తీర్చుకున్నారు. యువతీ యువకులు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బోనాల ఉత్సవాలను తిలకించేందుకు స్థానిక గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉత్సవాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.

**అడ్డగూడూర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవమన బీరప్ప దేవునికి ఆదివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో బోన నైవేద్యములతో దేవునికి మొక్కులు చెల్లించారు. బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారుల డోల్ల చప్పుళ్లతో,



ఆటపాటలతో, శివసత్తుల శిగాలతో, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా బోనాలను మహిళలు భక్తిశ్రద్ధలతో బీరప్ప దేవునికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి సోమయ్య, నాగులపల్లి రమేష్, ఆసర్ల వీరస్వామి, ఆసర్ల బీరమల్లు, కురుమ సంఘం మద్రిగడ్డ అధ్యక్షులు నోముల ఉపేందర్, కురుమ సంఘం అధ్యక్షులు తుప్పతి నరసయ్య, తుప్పతి కృష్ణమూర్తి, బండి కొమరయ్య, బీరమల్లు, లక్ష్మణ్, కుమారస్వామి, నరసయ్య, మల్లయ్య, బలరాములు, కంచర్ల నరసయ్య, వీరస్వామి, కురుమ కులస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలకు తరలివెళ్లిన జైగౌడ్ సంఘం నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్ న్యూస్ః హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375 జయంతి ఉత్సవాలకు పట్టణం నుండి జైగౌడ్ సంఘం నాయకులు ఆదివారం తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో జైగౌడ్ ఉద్యమ జాతీయ ఉపాధ్యక్షులు నారగోని శంకర్‌గౌడ్, జై గౌడ్ సంఘం రాష్ట్ర నాయకులు నారగోని కృష్ణయ్యగౌడ్, జైగౌడ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావుగౌడ్, జైగౌడ్ ఉద్యమ సంఘం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు రామకృష్ణగౌడ్, జై గౌడ్ సంఘం పట్టణ అధ్యక్షులు సోమగాని నరసింహా గౌడ్, జై గౌడ్ సంఘం పట్టణ యూత్ అధ్యక్షులు రఘు రామకృష్ణగౌడ్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డుకు చెందిన వల్లపుదాసు సునీల్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందడం జరిగింది. కెఎస్ఆర్ ఫౌండేషన్,దిల్ యువసేన సభ్యులు సునీల్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం రూ. 5 వేల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా కెఆర్ఎస్ ఫౌండేషన్,దిల్ యువసేన సభ్యులు కస్తాల దిల్ మాట్లాడుతూ సమాజంలో ఇబ్బందుల్లో ఉన్నవారికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో మేళ్లచెర్వు ముక్కంటి,కస్తాల సైదులు, నరందర్,సైదులు,చడపంగు యేసుపాదం,గోపాల్‌దాస్ కిరణ్,సోమపంగు వీరబాబు,కలకొండ పవన్, చిలక పవన్,పల్లె క్రాంతి పాల్గొన్నారు.

# ఉమారాణి ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం ప్రభాకర్‌రెడ్డి సతీమణి స్వర్గీయ ఉమారాణి ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం స్థానిక వివియం హైస్కూల్లో జరిగింది. ఈ సందర్భంగా నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదా, 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్, సలువు చంద్రశేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు ఉమారాణి చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు.




# ఉపేంద్రాచారికి స్వరకిరిటీ జాతీయ ప్రతిభా పురస్కారం



చివ్వెంల, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రం 5వ వార్డు దురాజుపల్లికి చెందిన గుండెపురి ఉపేంద్రాచారికి స్వర కిరిటీ జాతీయ ప్రతిభా పురస్కారం లభించింది. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరులోని మహాలక్ష్మి గోపాలస్వామి కళ్యాణ మండపంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సింగర్ ఫీస్ట్ 2025 లో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ కుమార్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయనకు పూలమాలలు, శాలువాలతో పురస్కారాన్ని అందించి ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రం 45వ వార్డులో మున్సిపాలిటి బిల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఉపేంద్రచారికి మున్సిపాలిటి సిబ్బంది, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ : అడ్డగూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు టపాకాయలు కాల్చి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దర్శనాల అంజయ్య, గజ్జెల్లి రవి, గూడెపు పరమేష్, బాబు మహాజన్, దర్శనాల మహేందర్, మందుల కిరణ్, పోలేపాక అబ్బులు, గూడెపు నరేష్, తోట నవీన్, సోమన్న, అయోధ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ సమావేశం

## -రీటెండర్, మార్కెట్‌యార్డ్‌లో కమిటీచే ధ్యానం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఏకగ్రీవం తీర్మానం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కమర్షియల్ షాప్స్ రీటెండర్, మార్కెట్ యార్డ్‌లో కమిటీచే ధ్యానం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఏకగ్రీవం తీర్మానం ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కమిటీచే తీర్మానం చేసి ఆమోదించారు. మార్కెట్ కమిటీ వచ్చిన తర్పాలిన్లు, ధ్యానం అరపెట్టు యంత్రం పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ రఘుమరెడ్డి, వ్యవసాయ అధికారి నాగరాజు, డైరెక్టర్లు బోయ వెంకట్, కరంటోత్ శంకర్ నాయక్, డిల్లీ చంద్రకళ, మహమ్మద్ గౌస్, చిమ్మల వెంకట్ రెడ్డి, పబ్బు శ్రీకాంత్ గౌడ్, దాచేపల్లి విజయ్, గజ్జెల క్రిష్ణమూర్తి, కార్యదర్శి రవీందర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



# రంగుల్లేని గోడలు... స్టేజ్ లేని మునుగోడు హైస్కూల్...

- దాతల కోసం ఎదురుచూపులు...!

- హైస్కూల్‌కు తక్షణమే రంగులు శాశ్వత స్టేజ్‌ను నిర్మించాలంటున్న తల్లిదండ్రులు

- ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు పంపిన స్కూల్ నేడు వెల వెల..!

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరత స్పష్టంగా కనిపిస్తుంది. పాఠశాల భవనానికి రంగులేమీ లేకపోవడం, విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు స్టేజ్ లేకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయనీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరుకే మునుగోడు నియోజకవర్గం అయినప్పటికీ ప్రభుత్వ హైస్కూల్ మౌలిక సదుపాయాల కొరతతో అల్లాడుతోందనీ పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. గత కొన్ని ఏండ్లుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు పంపిన మునుగోడు హైస్కూల్ నేడు వేల వేల బోతుందని గ్రామస్తులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గతంలో ఉన్న భవనాలు పూర్తిగా శిధిలావస్థలోకి వెళ్లడంతో నూతనంగా భవనాలు నిర్మించారు.ఈ నూతన భవనాలనికి ఇప్పటివరకు ఎలాంటి రంగులు వేయకపోవడం వల్ల విద్యార్థులలో మనోభావాలు దెబ్బతిం టున్నాయని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.అంతే కాకుండా, పాఠశాలలో ఒక సరైన స్టేజ్ లేకపోవడం వల్ల సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ వేడుకలు, స్కూల్ అసెంబ్లీ వంటి కార్యక్రమాలను నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయనీ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది లోలోపల మధన పడుతన్నట్లు తెలుస్తుంది. తాత్కాలికంగా నేలపై కార్యక్రమాలు నిర్వహిస్తుండడం వల్ల విద్యార్థులు ప్రోత్సాహాన్ని కోల్పోతున్నారనీ మండిపడుతున్నారు.స్థానికులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దీనిపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. మునుగోడు హైస్కూల్‌కు తక్షణంగా రంగులు



వేయించడంతో పాటు ఒక శాశ్వత స్టేజ్ నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఇప్పుడు శాశ్వత పరిష్కారం కోసం దాతల వైపు ఆశగా చూస్తోంది ఆ చదువులమ్మ తల్లి.విద్యార్థులలో కళాపరమైన ప్రతిభను ప్రోత్సహించేందుకు, జాతీయ పండుగలు, పాఠశాల కార్యక్రమాలు నిర్వహించేందుకు సరైన మంచి స్టేజ్ అవసరమై ఉంది. ప్రస్తుతం ఉన్న స్థితిలో నేలపై లేదా తాత్కాలిక ఏర్పాట్లతో కార్యక్రమాలు జరపాల్సి వస్తోందనీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మారిందనీ మండిపడుతున్నారు. ఇకనైనా పాఠశాల అభివృద్ధికి మద్దతు ఇచ్చేందుకు దాతలు ముందుకు రావాలని, భవనాలకు రంగులు వేసేందుకు, స్థిరమైన స్టేజ్ నిర్మాణానికి సహకరించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులను వేడుకుంటున్నారు.

# సొంతింటి కలను నెరవేర్చుకోండి

## రాయల్ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ డైరెక్టర్ బషీరుద్దీన్





నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : కాలుష్యానికి దూరంగా ప్రశాంత వాతావరణంలో రాయల్ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని గిరిక బావిగూడెంలో నూతనంగా నిర్మించిన సాయి కృష్ణ హౌసింగ్ కాలనీలో నిరుపేద ప్రజలు సొంత ఇంటి కలలు నెరవేర్చుకోవాలని ఎండి మహమ్మద్ బషీరుద్దీన్ తెలిపారు. ఆదివారం ఆయన పూజలు చేసి సాయి కృష్ణ హౌసింగ్ కాలనీ బుకింగ్ ప్రారంభించారు. కార్యక్రమానికి రియల్ ఎస్టేట్ ముఖ్యులు, సాయి కృష్ణ హౌసింగ్ సొసైటీ డైరెక్టర్లు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో అత్యంత అనుభవంతో ఇప్పటికే నలగొండలోని సాగర్ రోడ్ భాగ్యనగర్ కాలనీ, ముషంపల్లి రోడ్డు ధాత్రి నగర్ కాలనీ, మేళ్ల దుప్పలపల్లి రోడ్డు శుభోదయ హౌసింగ్ కాలనీ పూర్తిచేసుకుని ఎందరికో సొంతింటి కలను సకారం చేయడం జరిగిందని తెలిపారు. హౌసింగ్ కాలనీ ప్రారంభోత్సవ సందర్భంగా పట్టణంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ప్లాట్లను బుక్ చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మలమోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చిన్నాల జానయ్య, రియల్ ఎస్టేట్ వ్యాపారులు రాజలింగం, గుండబోయిన వెంకన్న పాల్గొన్నారు.

# ప్రధాన కార్యాలయం నందు ఆలయ అధికారులచే సమావేశం

## ఈవో భాస్కరరావు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆలయ ఈవో ఆలయ పరిసర ప్రాంతములు పర్యవేక్షణ చేయుచు పోలీస్ కంట్రోల్ రూమ్ నందు సిసి ఫుటేజ్ మానిటరింగ్ సిస్టం పరిశీలించారు. అనంతరం ఆదివారం ప్రధాన కార్యాలయం నందు ఆలయ అధికారులచే సమావేశం ఏర్పాటు చేసి దేవస్థానం నందలి ఆలయ భద్రతకై అవసరమగు సెక్యూరిటీ సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో సరఫరా చేయుటకు అర్హత గల ఏజెన్సీల నుండి టెండర్లు పిలుచుటకు, లీగల్ అండ్ లీజస్ విభాగమునకు సంబంధించిన ఇతర టెండర్లపై కూడా తగు చర్యలు గైకొనబడినవి. అలాగే రాత్రి సమయ వేళల్లో భక్తుల భద్రత విషయమై ఎస్పీఎఫ్ సిబ్బందికి పెట్రోలింగ్ వాహనము ఏర్పాటు చేయవలసినదిగా, దేవస్థానం పరిసర ప్రాంతాలలో ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయుటకు సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వీరికి తగు ఆదేశాలు జారీ చేసినారు.

# మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

కోదాడ, మేజర్‌న్యూస్ : మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కోదాడ,హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. కోదాడకు 50 కోట్ల నిధుల తో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు,16.89 కోట్ల రూపాయలతో కోదాడ ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకీకరణకు నిధులు మంజూరు చేయించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఈ రెండు నియోజకవర్గాలు నేడు మంత్రి ఉత్తం, ఎమ్మెల్యే పద్మావతి నాయకత్వంలో రాష్ట్రంలోనే గుర్తింపు పొందుతూ రెండు నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అవినీతికి వ్యతిరేకంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఎప్పటికి ఉంటారన్నారు. కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు మూడున్నర కోట్లతో సిటీ స్కాన్ పరికరం కూడా మంజూరు చేయించారని ఇకపై పేద ప్రజలకు వేల రూపాయల ఖర్చు తగ్గి ప్రభుత్వ వైద్యశాలలో కార్పొరేటర్ స్థాయి వైద్యం అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఖాజా, చందా నిర్మలా, వేమూరి విద్యా సాగర్, అనీల్, చామర్తి బ్రహ్మం,రావెళ్ళ కృష్ణారావు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఆలయంలో విశేష పూజలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉం ది. ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో స్వామి వారి భక్తులు ఆలయానికి విచ్చేశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది.స్వామి వారి దర్శనానికి దాదాపు రెండు గంట సమయం పడుతుంది. ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండ టంతో ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది. నిత్యా కల్యాణం,లడ్డు ప్రసాదం కౌంటర్లు,సత్యనారాయణ స్వామి వ్రత మండపం,కొండక్రింద కల్యాణ కట్ట,పుష్కరిణి,వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి కనిపించింది.